# ఇద్దరం సమానమే

వసుధ



తలుపు దబ దబా చప్పుడైంది.

"అబ్బబ్బ ..." రెండు గొంతులూ ఒకే సారి విసుక్కున్నాయి.

"కరుణా ! పాలు వచ్చినట్లున్నాయి చూడు" అన్నాడు రావ్.

"నన్నెందుకు లేపడం? మీరే పట్టరాదూ" విసుక్కుంది కరుణ.

"అబ్బబ్బ, లే కరుణా, మరీ బద్ధకం పెరిగింది నీకు" విసుగ్గా అన్నాడు రావ్.

"ఏం ? నేనే ఎందుకు లేవాలి? యివాళ్టి నుంచి 'యిద్దరం సమానమే' అన్నారుగా. లేవనుగాక, లేవను మీరే పట్టండి." ముసుగు బిగదీసింది.

" ఆడదానివి కాదూ ? " గట్టిగా విసుక్కుని, ముసుగు తీసిపారేసి, యింకా ఆలస్యమైతే 'ఆ పాలవాడు తలుపు ఎక్కడ బద్దలు కొట్టేస్తాడో' అని లేచాడు. పాలు పోయించుకుని వచ్చి మళ్లీ పడుకున్నాడు.

"థాంక్యూ డియర్! ఆడది మగవాడికి ఏ విధంగానూ తీసిపోనపుడు, యిలాంటి పనులు యిద్దరూ చేసుకోవాలి యివాళ్టి నుంచి" అంది మీద చెయ్యి వేస్తూ.

"ఊం. చాల్లే ! పాలు పోయించుకున్నాక సరసం." చెయ్యి పక్కకి నెట్టూ "యిద్దరం సమానం అన్నపుడు నీవు మాత్రం నాజూకుగా పనులెందుకు తప్పించుకోవడం ? నాతోపాటే నువ్వూ సమానంగా చేయి" అన్నాడు.

"సరే. యీ రోజు లగాయితూ అన్ని పనుల్లో యిద్దరం సమానమే ! మరి రెడీయా ?" అంది.

"సమానం" అనగానే మీ ఆడాళ్ల కెంత ఉత్సాహం ? తెల్లారక ముందే ఈ పేచీలు దేనికిగాని, తర్వాత ఆలోచిద్దాం పడుకో" అన్నాడు మత్తుగా. అరగంట కాలేదు యింకా, మళ్లీ తలుపు దబదబా బాదిన చప్పుడు !

"ఈసారి నీవంతు" అన్నాడు రావు లేచి.

"అబ్బ" విసుక్కుంటునే లేచి తలుపు తీసింది. పనిమనిషి వచ్చింది. అంట్లు బయటపడేసి, లోపలికివచ్చి 'మీరు అంట్లన్నీ తొలిచి లోపల పెట్టండి" అంది.

"అమ్మ బాబోయ్" హడిలిపోయాడు రావ్. "కరుణా! మంచిదానివి కదూ? ఆ పని నువ్వే చేయ్. దాని బదులు కాఫీ నేను చేస్తాలే" అన్నాడు బతిమిలాడుకుంటూ.

"ఏం, ఎందుకనీ, 'యిద్దరం సమానమే' గా!" అంది కరుణ.

"ఈ ఒక్కపనే. యింకేదీ తప్పించుకోనుగా!" అన్నాడు రావ్ దీనంగా.

"సరే" అని ఒప్పుకుంది. యిద్దరూ మొహాలు కడుక్కొని రావ్ చేసిన కాఫీ తాగి కూర్చున్నారు. పనిమనిషి యిల్లు వూడ్చి వెళ్లిపోయింది.

"మరి, వంట ఎవరు చేయాలి" అంది కరుణ.

"నువ్వే" ఠక్కున అన్నాడు రావ్.

"నో, నో, రోజూ నేనేగా చేసేది. ఈరోజు మీరే చెయ్యాలి" అంది కరుణ. "లేవండి, ఆఫీసు టైమయేలోపల వంట పూర్తిగావద్దా?" అంది పైగా.

"అబ్బా ! చంపుతున్నావే ! అయితే నేను కూరలు తరిగి యిస్తాను, పచ్చడినూరతాను. నువ్వు అన్నం, చారు చేసేయ్." ఆ రోజుకు పచ్చడి, కూర లేకపోయినా, అన్నం, చారు అయినా మిగుల్తాయని, అన్నాడు.

'ఓ.కె' అని లేచింది కరుణ. టమాటో పచ్చడికి, 'కాబేజీ' కూరకు తీసాడు బుట్ట లోంచి. కరుణ గబగబా వంటయిలు వూడ్చి, స్టవ్ వెలిగించి, బియ్యం కడిగి పడేసింది. యింకో స్టవ్‌మీద స్నానాలకు నీళ్లు పెట్టింది. రావ్ కాబేజీ, కత్తి తీసుకుని కూర్చున్నాడు.

"కరుణా, యిలా తరిగేస్తే చాలు కదూ?" తామరాకులో సగం అంత భాగాలు చేస్తూ అడిగాడు. నవ్వాపుకోలేకపోయింది కరుణ.

"తినేటప్పుడు అలాగే తింటున్నామా ? బాగా చిన్నవిగా తరగాలి" అంద.

"వేగితే చిన్నవయిపోతా యనుకున్నాను" అని, నిలువుగా తరిగి, స్టైయిల్‌గా, 'టకటకా' కోయబోయి, 'పరపరా' వేలు కోసుకుని, 'కెవ్వు'న అరిచి, నోట్లో పెట్టుకున్నాడు వేలు.

జాలిగా చూసింది కరుణ. అంతేగానీ కాబేజీ తరగలేదు. కోపంగా చూస్తూ, అష్ట కష్టాలుపడి ఎలాగో తరగడం అయిందని పించాడు.

"ఊం ! యింక పచ్చడి చేసేస్తాను" అన్నాడు.

"ముందు నా కూర" అంది కరుణ. "ఉహూ! ముందు నా పచ్చడి" అంటూ, కూరకని పెట్టిన బాండీలో యిన్ని టమాటాలు వేసి, యింత నూనె పోసాడు

"అంతనూనే! అసలే ధరలు మండి పోతుంటే" అంది కరుణ

"యిదిగో మేడమ్. చెయ్యమన్నాక మా యిష్టం 'యిద్దరం సమానమే' నా యిష్టం వచ్చినట్లు వాడతాను" అన్నాడు రావ్ తీక్షణంగా.

"వాడుకోండి నాదేముంది?" అనుకుంటూ, బాత్‌రూమ్‌లో టవల్ వేసివచ్చి, "యింక దింపండి, నేను కూరచేయాలి యింకా" అంది

"అంత తొందర పనికిరాదు" దింపి రోట్లోవేసి, యిన్ని పచ్చి మిరపకాయలు, యింత ఉప్పు కూడా వేసి, రోకలి తీసి "చూస్కో, తడాకా" అంటూ 'ధనా' మని రోకలిలో దంచాడో, లేదో, "బాప్‌రే" అంటూ అంతెత్తున ఎగిరిపడ్డాడు

"ఈసారేమయింది?" శాంతంగా అడిగింది కరుణ.

"ఛ; ఛ వెధవ పచ్చడి. కరుణా, నేనింత చేయను" అన్నాడు కళ్ళల్లో నీళ్ళుకారుతుంటే.

"అలాగంటే నేనూ చేయను. అన్నిపన్లూ నేనొక్కదాన్నే చేస్తే, 'యిదీ ఒక పనేనా' అని తీసిపారేస్తారు. మీతో సమానంగా జాబ్ చేస్తున్నాను. కష్టపడుతున్నాను. యింట్లో పని మీరూ పంచుకోవాల్సిందే" ఖచ్చితంగా అనేసి, కూరదింపి, స్నానానికి వెళ్ళిపోయింది.

కచ్చగా పచ్చడి నూరేసి, చేత్తో గిన్నెలోకి ఎత్తబోయి, మళ్ళీ అంతెత్తున ఎగిరాడు కోసుకున్న వేల్లోకి పచ్చడి దూరి ఒకటే మంట "అబ్బా!" అనుకొని, ఎలాగో పచ్చడి ఎత్తి, లేచాడు యిద్దరూ స్నానాలు పూర్తి చేసాక, "టిఫిన్ బాక్స్‌ల్లో అన్నం కలిపి పెట్టండి" అంది కరుణ. "నువ్వే పెడ్దూ" అన్నాడు.

"అలాగయితే అన్నాలు మీరే వడ్డించాలి" అంది కండీషన్ పెడ్తూ

"వద్దులే, నేనే సర్దుతా" అని పచ్చడి బాగావేసి కలిపి కరుణ బాక్స్‌లో పెట్టి, తను కూరలో కలుపుకున్నాడు.

కరుణ కంచాలు పెట్టి, అన్నం వడ్డించింది.

పచ్చడితిని, 'కారం' అనబోయి, అంటే మళ్ళా పనంతా తననే చేసుకోమంటాడని, "మీరూ బాగా చేస్తారే వంట! ఏమో అనుకున్నా" అంది.

"ఛ ఛ, కరుణా నువ్వు చేస్తే తిని, ఈ లిండి తినబుద్ధి కావటంలేదు. ఎలా అయినా నీ చేతి రుచి రాదు" కాస్త పొగిడితే అన్నా మర్నాడు పని తప్పుతుందేమోనని ఆశగా అన్నాడు రావ్.

"అవ్వే, అదేంకాదు. నలభీములు కూడా మీ ముందు బలాదూర్" అంది కళ్ళలో, నీళ్ళు కార్తున్నా.

యిద్దరూ ఒకర్నొకరు పొగుడుకుంటూ, భోజనం అయిందనిపించారు. ఇంటికి తాళం వేసి బయల్దేరారు. సిటీబస్ వచ్చేటప్పుడే రష్‌గా వచ్చింది. ఎలాగో ఒక్కసీటు సంపాదించాడు రావ్. రోజూ అయితే కరుణను కూర్చోబెట్టి, తను నించునేవాడు. ఆరోజు కూడా అలవాటుగా "కూర్చో" అనబోయి, 'యిద్దరం సమానమే' గా? అనుకుని, హాయిగా కూర్చున్నాడు. కరుణకు ఒళ్ళు మండిపోయింది. "ఈ మగవాళ్ళమధ్య తను నలిగి ఛస్తున్నా, ఏం పట్టనట్లు ఎంత దర్జాగా కూర్చున్నారో" దిగేదాకా తిట్టుకుంటూనే వుంది. స్టాప్‌లో దిగారు యిద్దరూ.

ఏదో తిట్టబోతున్న కరుణను చూసి,

"యిద్దరమూ సమానమే" అన్నాడు. కోపం దిగమింగి, నోరు రక్కున మూసుకుంది కరుణ.

"సాయంత్రం వచ్చేటప్పుడు కూరలు తీసుకురండి" అంది మామూలుగా.

"రోజూ నేనే తేవటంలేదూ? ఈరోజు నువ్వు తీసుకురా" అన్నాడు.

"ఎలా? అక్కడందరూ వింతగా చూస్తారు. అదీగాక, అవన్ని మోసుకుని నేను రాలేను బాబూ". అంది విసుగ్గా.

"ఇద్దరం సమానమే! నేనూ మోసుకు రాలేను" అన్నాడు సందుమలుపు తిరుగుతూ. "సాయంత్రం నేను యింటికివెళ్తా, కూరలు తీసుకురావడం మర్చిపోకు" హెచ్చరిస్తూ తన ఆఫీసులో దూరాడు రావ్. కక్ష తీర్చుకున్నందుకు మనశ్శాంతిగా వుంది రావ్‌కు.

"ఛీ ఛీ, మగబుద్ధి" తిట్టుకుంటూ తన ఆఫీసుకు వెళ్ళిపోయింది కరుణ. సాయంత్రం యింటికి వస్తుంటే కూరల సంగతి జ్ఞాపకం వచ్చింది. అయినా గుర్తులేనట్లు నడిచి బస్‌స్టాప్‌కు చేరుకుంది నీరసంగా. యింటికి చేరేసరికి రావ్‌వచ్చి తీరుబడిగా కాఫీ చేసుకుని తాగేస్తున్నాడు.

"నా కాఫీ" అంది కుర్చీలో కూలబడుతూ.

"చేసుకో" అన్నాడు చిద్విలాసంగా.

"రోజూ నేను చేసియిస్తే తాగడంలా? ఒక్కరోజులో బయటపడిపోయారు. అసలు మగబుద్ధే అంత" ఛర్రున కుర్చీలోంచి లేచి కాఫీ చేసుకుని త్రాగి కూర్చుంది.

"కూర్చుంటే ఎలా? నాకు ఆకలేస్తుంది ఏమన్నా టిఫిన్ చెయ్యి" అన్నాడు రావ్.

"టిఫిన్ మీరే చెయ్యండి అన్నం నేను చేస్తాలే" అంది నీరసంగా.

"చారు పెట్టేసాను. అన్నం కూడా నేనే వండుతాను. టిఫిన్ నువ్వేచెయ్" అన్నాడు.

## మునగాకు కూర

కావలసిన వస్తువులు: మునగాకు 6 కప్పులు, పెసరపప్పు పావుకప్పు, కారం కొద్దిగా, జీలకర్ర కొద్దిగా, ఆవాలు 2 టీ స్పూన్‌లు, మినపప్పు 3 టీ స్పూన్‌లు కొబ్బరి అరచెక్క, నూనె 3 టీ స్పూన్స్, వెల్లుల్లి 4 రెక్కలు, పసుపు చిటికెడు, ఉప్పు తగినంత. మొదట మునగాకును శుభ్రంగా కడిగి ఎక్కువ నీళ్ళలో ఉడక పెట్టాలి. ఆ ఆకు పసరంతా నీళ్ళలోకి దిగిపోతుంది. నీళ్లను వేరుచేసి, ఆతర్వాత మునగాకును ఒక పాత్రలో ఉంచాలి! తర్వాత పెసరపప్పు వేయించి, ఒకమాదిరిగా ఉడక బెట్టాలి. పెసరపప్పు ఉడుకు తున్నప్పుడే మునగాకువేసి. ఉప్పు, కారం, కొబ్బరికోరు, పసుపు, వెయ్యాలి. అలా కాసేపు ఉడక నిచ్చి దింపేయాలి!

తర్వాత, మినపప్పు, ఎండు మిర్చి ముక్కలు, ఆవాలు, జీలకర్ర, చితకకొట్టిన వెల్లుల్లి ముద్ద, వీటిని కొద్ది నూనెలో వేయించి, వేగిన తర్వాత, పైన తయారుచేసి ఉంచుకున్న ములగ కూరని, ఈపోపులో వేసి బాగా తిరగమూత కలిపి, పొడిపొడిగా అయ్యే వరకూ ఉంచి, దింపేయాలి.

— జి. రామలక్ష్మి.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
– శస్త్రచికిత్స
అవసరములేదు!

70 సం॥గా దేశఖ్యాతిగాంచిన
నారసింహలేహ్యము
పాలామిశ్రీ, నపేదామిశ్రీ, రజితము, కుంకుమపువ్వు, మొ అనేక వస్తు సముదాయము అన్ని విధములైన బలహీనతలను పోగొట్టి పుష్టి, పటుత్వము, మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమమైనది. 1 డబ్బా ఖరీదు రు. 6–75 పోస్టేజి అదనము.
పి. శి. ఏ. అండ్ కో.,
పెరిదేపి, ప్రకాశం జిల్లా
పెద్ద క్యాటలాగు, వైద్య సలహా ఉచితము.
ఏజన్సీలు యివ్వబడును.

పోషణయే కారణం
– పిన్నలు పెద్దలు ఉల్లాసంగా వుండటానికి

ఆల్బో-సాంగ్ మీకు పూర్తి పోషణను సమకూరుస్తుంది ఇందులో కాల్షియం, భాస్వరం, ఖనిజాలు ముఖ్యమైన పోషక పదార్థాలు మరియు బలాన్నిచ్చే భారతదేశపు మూలికలు సమృద్ధిగా వున్నాయి అందుకనే ఇది మంచి ఆరోగ్యం కోసం ఆదర్శప్రాయమైన టానిక్ ఎదిగే పిల్లలు ఎసిపాపలున్న తల్లులు వృద్ధులు, కుటుంబంలో ప్రతి ఒక్కరికీ కూడా ఎంతో మేలైనది

ఆల్బో సాంగ్ మీరు మామూలుగా తీసుకునే ఆహారాన్ని మరింత బలపరుస్తుంది, జీర్ణశక్తిని ఎంతో పెంపొందిస్తుంది ఆహారంలోని పోషకపదార్థాలను పూర్తిగా గ్రహించేలా చేస్తుంది అంతేకాదు, మీ నరాలకు విశ్రాంతిని కూడ కలిగిస్తుంది

ఆల్బో సాంగ్ పౌడర్ రూపంలోను మరియు మాత్రల రూపంలోను లభిస్తుంది మాత్రలలో తీపి పదార్థం లేదు కాబట్టి అతి మూత్ర వ్యాధి వున్న వారు కూడ తీసుకోవచ్చు

జె. & జె. డిషేన్
లేబొరేటరీస్
(ప్రై.) లిమిటెడ్
హైదరాబాద్




అల్బో-సాంగ్
కుటుంబంలో అందర్నీ ఆరోగ్యంగా వుంచేందుకే మరి.



ఎకానమి ఫ్యామిలీ పాకెట్' కోసం మీ డీలరును అడగండి.

## ఇద్దరం సమానమే

''లేకపోతే హోటలు నుంచైనా ఏదైనా తీసుకురా'' అన్నాడు మళ్ళీ

''హోటల్ నుంచి నేను తెచ్చిపెడ్తే తింటారా ? సిగ్గులేకపోతేసరి !'' ఎగిరిపడింది కరుణ

''ఏం యిద్దరం సమానమే అయితే, నేను చేసేపనులు నువ్వు చెయ్యడానికి సిగ్గు ఎందుకు ? ప్రొద్దున్న నేను చెయ్యాలా వంట పని ? '' అన్నాడు. మాట్లాడకుండా కాసేపు కూర్చుని, లేచివెళ్ళి యింత ఉప్పుపోసి ఉప్మా చేసింది.

''ఛి, ఛీ ..ఉప్పగా ఉంది'' అనిప్లేట్ తోసేసి, షర్టు వేసుకుని, బయటకు వెళ్ళిపోయాడు ''అంతేకావాలి మీకు'' ఆ క్షణంలో తన ఆకలి కూడా మరచిపోయింది కరుణ. అరగంట తర్వాత పక్కపొడి ఎములుస్తూ వచ్చాడు. ''హోటల్‌లో బాగా మెక్కి వచ్చారు. హోటల్‌కు వెళ్ళిన మనిషి నాక్కూడా తీసుకురాకూడదూ ఏదన్నా ! మగబుద్దే అంత. హాయిగా మెక్కి వచ్చారు తను మాత్రం'' కసిగా అనుకుని ముసుగుతన్ని మూడంకె వేసి పడుకుంది.

గంట తర్వాత ముక్కులు బద్దలయ్యే వాసనలో, అన్నంగిన్నె 'ఢామ్మ'ని కిందపడ్డ చప్పుడుకు ఉలిక్కిపడి లేచింది వంటయింట్లో ఉన్నాడు రావ్ ''ఏమయింది ?'' అంటున్న కరుణను చూసి, ''అబ్బే, ఏంలేదు, నువ్వేంటి అంతసేపు నిద్రపోయావు ? నావంట అయిపోయింది'' అన్నాడు సొట్టపడ్డ గిన్నెకు అడ్డంగా కూర్చుంటూ ''చూస్తే చంపేస్తుంది'' అనుకున్నాడు మనసులో. ''అన్నం మాడిన వాసన వస్తోందే ?'' అంది గాలిపీలుస్తూ.

''అబ్బే, కొద్దిగా అంతే'' అన్నాడు.

కరుణ మొహం కడుక్కొని వచ్చి, కంచాలు పెట్టింది. ''వడ్డించండి'' అంది. ''యిదిగో'' అంటూ వచ్చి, అన్నంగిన్నె గబగబా మూతతీసిచూసి, బిత్తరపోయాడు రావ్. అన్నం అంతా నల్లగా మాడిపోయి వుంది. పైన మాత్రం కొద్దిగా పచ్చపచ్చగా వుంది.

''పెట్టరేం ?'' అంది కరుణ, ''అదీ, అదీ...'' అంటూ ''యిహిహీ,,... అన్నం, అన్నం'' అంటూ నసుగుతున్న రావ్‌ను చూస్తూ, అన్నంగిన్నె దగ్గరికి లాగి చూసింది.

## శృతిమించిన సారధ్యం

ఏడవమూడో తేదీ మూడు, నాల్గు గంటల మధ్య కాలంలో పిడబ్ల్యుడి లారీ ఒకటి ఆధోని వదలి శరవేగంతో ఫది మైళ్ళ దూరంలో వున్న కోటికల్లు అనే వో పల్లెటూరు చేరి అక్కణ్ణించి ఎమ్మిగనూరు వెళ్లాలనే కోర్కెతో, బస్సు దొరక్క నిలబడి వున్న కొంతమంది ప్రయాణికులను ఎక్కించుకుందట. అందులో ఆ వూరు హెడ్మాస్టరు, వో ఆరెమ్పి డాక్టరుగారూ వుండడంవల్ల మర్యాద కోసం వారిని సీటులో ఎక్కించి,మిగతా వాళ్లను లారీ బాడీలో ఎక్కించి, డ్రయివరు తానూ బాడీలో ఎక్కి, క్లీనరుకు సారధ్యం యిచ్చాడట క్లీనరు పుంజుకున్న వుత్సాహంతో వో పందడుగులు విమాన వేగంతో వెళ్లి, అక్కడిక సారధ్యం శృతిమించడం వల్ల బండిని గతి తప్పించాడట దాంతో లారీ రోడ్డు వదలి పల్లంలోకి తిరగబడి పోయిందట లారీలో వాళ్ళందరూ క్రింద పడ్డారట ఆ లారీలో వున్న విడి సిమెంటంతా వారి మీద పడ్డదట క్యాబినులో కూర్చున్న మేష్టరు గారు, డాక్టరుగారూ మాత్రం లారీ క్రింద యిరుక్కు పోయారట చూసరులు పరుగున వచ్చి శక్తి కొద్దీ లారీని లేవనెత్తారట "నన్ను లాగండి,నేను బ్రతుకుతాను అని డాక్టరుగారు కేకలేశారట హెడ్మాస్టరు అంతకు ముందే చనిపోయారట. బండి ఎత్తినపుడు చేయి వోసారి జారడంతో ఆ డాక్టరు గారు ప్రాణాలు డీలా అయి పోయాయిట బయటకి లాగి సోడా పట్టించిన వెనుక ఆయన పోయారట డ్రయివరుకూడా దాహం అంటే అతనిక్కూడా నీళ్లు పట్టించి, యింకా ప్రాణం వుండడం వల్ల (!) అతన్ని మోసుకుని బస్సు స్టాపు చేరుకునేలోగా అతనూ చనిపోయాడట రోడ్డు మీద ఆ మూడు శవాలూ, జాగరణ చేస్తూ పోలీసులూ ఆ రాత్రంతా వున్నారట ఇతి స్మృతే !



## బూడిదలోపోసిన పన్నీరు !

పొగత్రాగినా, పీల్చినా కాన్సరువంటి భయంకర వ్యాధి వస్తుందని ప్రపంచంలోని శాస్త్ర విజ్ఞానులంతా ఎలుగెత్తి ఏకకంటంతో అరుస్తూ వుంటే, సిగరెట్ పెట్టెలమీద ఆరోగ్యానికి సంబంధించిన హెచ్చరిక వుండాలిహనుంచీ అని ఒకేమాటలో కొట్టి పారేశారట ఈ విషయం మన దేశంకూడా నిశ్చయించుకుంటే యిహ బర్మింగ్ హామ్ లీడ్సు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఫిలప్ అనే ఆయన యిదంతా ఒక కమిటీలో తప్పు అంచనా వేయడమే గాకుండా యీ పరిశోధనలకోసం విజ్ఞానశాస్త్రం ఖర్చుపెట్టిన డబ్బంతా కూడా బూడిదపాలయిన పన్నీరుపొమ్మన్నాట్టయన, లంగ్ కాన్సర్ వంశపారం పర్య రోగమని యీయన వాదనట పైగా కాన్సరనేది వో విడిరోగంకాదని, రోగాల సముదాయమనీ ఆయన అన్నారట వో శాస్త్ర విజ్ఞాని అరవై య్యేళ్లు పరిశోధించి ఇంకు అయిపోయిన పెన్నును పరాబుడ్డిలోని సిరాలో ముంచి రాసి కలంగా కూడా వాడుకోవచ్చునని పసిగట్టేశాడట!

## కారుప్రమాదంలో సినీనటి విజయభాను మృతి

పద్నానుగో తేదీన బెంగళూరునుంచి కాంచీపురం వస్తున్న వో కారును నెల్లూరుసమీపంలో వో లారీ ఢీకొందట ఫలితం ఆ కారులో ప్రయాణిస్తున్న సినిమా నటి విజయభాను మరణంగా తేలిందట. ఆమె కొందరు స్నేహితులతో ఆ కారులో ప్రయాణం చేస్తున్నారట

## షూటింగ్‌లో సునీల్‌దత్‌కి తీవ్రమైన గాయం

హిందీ నటుడు సునిల్ దత్ గ్వాలియర్ సమీపంలోని వో గ్రామంలో "ఆఖిగోరీ" అనే హిందీ చిత్రం షూటింగు సందర్భంలో వో యింటి కప్పు మీంచి మరో యింటి కప్పు మీదికి దూకే సంఘటనఘాన్సును డూప్‌కు యివ్వక, వుత్సాహంతో తానేదూకుతానన్నాడట పరేసని కెమెరాలు టదితరాలూ రెడీ అంటే రెడీ అనుకోగానే సునిల్ దత్ పదిహేనడుగుల ఎత్తున్న వో యింటి కప్పు జరజర ఎక్కి, బజరంగబలిని తల్చుకుని కుప్పించి ఎగిరి, అవతల యింటి కప్పు మీదికి దూకబోయి అంతపనీ చేయలేక అంతెత్తునుంచి ఆ రెండిళ్ళ మధ్య కుప్పగా పడి పోయారట తత్సంబంధంగా ఆయన ఎడమకాలికి తీవ్రమైన గాయం తగిలిందట

## నీటి తొట్టిలో పడి పిల్లవాడి మరణం

మద్రాసు రాయపేట వై. యమ్. సి లో పనిచేస్తున్న హృదయ్యనే ఆయన మూడేళ్ల కొడుకు పిచ్చయ్య నీళ్లతొట్టిలో ఆడుకుంటూ ఆడుకుంటూ జారి, తొట్టిలోపడి, చనిపోయాడట నీళ్లలో శవం తేలేకగానీ ఎవరూ చూడనేలేదట

---

"అయ్యో, అయ్యో ! ఏమిటండీ యిది ? అన్నం మాడిందా ? అంటే 'కొద్దిగా' అంటారే పైగా, ఏమిటీ యిది ? ఈగిన్నె యింక పనికొస్తుందా అసలు ?" గట్టిగా అరిచింది. "అదీ ... అదీ" నసుగుతున్నాడు రావ్. "నాబొంద, అసలు మిమ్మల్ని చెయ్యమనడమే నాబుద్ధితక్కువ. అయ్యోయీగిన్నె యిలా సొట్టపడం దేమిటండీ !" అలా తిడ్తూనే వుంది అరగంటదాకా. మౌనంగా అన్నీ విని, కంచాలు ఎత్తిపెట్టి, వంటింట్లోంచి బయటకు నడిచాడు రావు.

"నాకు ఆకలేస్తోంది" అంది కరుణ.

"నాకూనూ" అన్నాడు రావ్ వెంటనే

"మీకేం, హోటల్‌లో బాగా మెక్కి వచ్చారుగా?" కచ్చగా అని, నీరసంగా మంచం మీద వాలింది పక్కనే వచ్చి పడుకుని మీద చేయివేశాడు విసురుగా తోసేసింది.

"నేనేం చెయ్యను కరుణా ! నువ్వేగా 'యిద్దరం సమానం'అంటూ నాదుంపతెంచి, నాకడుపుమాడ్చి, నువ్వు ఆకలితో పడుకున్నావు. ఎవరు చేసేపని వారు చేస్తే ఎంత అందంగా, ఆనందంగా వుంటుంది చెప్పు. యిందులో ఎక్కువ తక్కువ లేమున్నాయి ?" అనునయంగా అన్నాడు.

"ఊఁ గొప్పే లెండి. పొద్దున బస్‌లో అంతమంది మగవాళ్ల మధ్య నేను నిలబడ్డప్పుడు ఏమయింది ఈబుద్ధి ?" అంది.

"నీకు తెలియాలనే అలా చేశాను. ఆ కాస్సేపటిలో నువ్వెంత అలిసిపోయావో అని, ఆ మగ వాళ్లందరూ నిన్ను తగులుతూ నించున్నారని నాకెంత బాధ అన్పించిందో తెలుసా ?" అన్నాడు రావ్.

"నిజంగా ?" అంది, రావ్ మెడచుట్టూ చేయి వేస్తూ.

"నిజ్జంగా !!" అన్నాడు రావ్, వత్తి పలుకుతూ.

"నాకూ అలాగేఅన్పించింది. మీరుపొద్దున్న వేలు కోసుకుని గంతులు వేస్తుంటే" అంది.

"నిజంగా ?" అన్నాడు రావ్ కరుణ కళ్లల్లోకి చూస్తూ.

"నిజ్జంగా !" అంది కరుణ రావ్‌ను ముద్దు పెట్టుకుంటూ.

"అందుకే వంటకు నువ్వు, బయట పనులకు నేను ఓకే ?" అన్నాడు.

"అలాగే, కానీ ముందు కాలే కడుపుల సంగతి ఆలోచించండి" అంది.

"లేమరి. హోటల్లో భోంచేసి, సెకండ్‌షో చూసొద్దాం" అన్నాడు హుషారుగా. లేచి డ్రస్సయి పదిహేను నిమిషాలలో బయట పడ్డారు

హోటల్‌లోకి అడుగుబెట్టూ "నాకు భలే ఆకలిగా వుంది" అన్నాడు రావ్.

"నాకూ భలే ఆకలిగా వుంది" అంది కరుణ.

"యిద్దరం సమానమే!" అన్నాడు రావ్, కరుణ చెయ్యి పట్టుకుని పక్కనే నడుస్తూ